క్లుప్తంగా

ఎల్‌హెచ్‌పీఎస్ ఉపాధ్యక్షుడికి సన్మానం



దశరథ్‌నాయక్‌కు స్వీటు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

కడ్తాల్: లంబాడా హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్‌ను స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, గిరిజన సంఘాల నాయకులు గురువారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం దశరథ్‌నాయక్ చేస్తున్న నిరంతర పోరాటానికి ఫలితం లభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హరిచంద్, సాయిలు, శంకర్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్లు వీరయ్య, సేవ్యా, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రమేశ్, నాయకులు లాయక్‌అలీ, బాలకృష్ణ, గణేశ్, రాజు, పాండు, శ్రీను, భీమన్, గోపాల్ తదితరులు ఉన్నారు.

బూత్ కమిటీల నియామకం



నూతన సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్: పార్టీని గ్రామాల్లో మరింత బలోపేతం చేయాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిలాల్ నాయక్, జిల్లా నాయకుడు రాందాస్‌నాయక్ పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం మండల పరిధి మైసిగండి గ్రామంలో బూత్ కమిటీలకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. 163 బూత్ కమిటీ అధ్యక్షుడిగా కల్యాణ్‌నాయక్, 164వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా విస్లావత్ వినోద్‌కుమార్‌ను నియమించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యా, రాందాస్, శ్రీశైలంగౌడ్, చందన్, దశరథ్, రాజ్‌కుమార్, కుమార్, ధన్‌రాజ్, సాయికుమార్, శ్రీకాంత్, కిషన్ తదితరులు ఉన్నారు.

పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ




ట్యాంకు బహూకరించిన దాత

ఆమనగల్లు: పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ఆమనగల్లు లయన్స్ క్లబ్ సభ్యుడు వీరబొమ్మ రామ్మోహన్ గురువారం 100లీటర్ల గల సామర్థ్యం వాటర్ ట్యాంక్‌ను బహూకరించారు. కార్యక్రమంలో లయన్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, సభ్యులు చంద్రశేఖర్, రమేష్, కొండల్‌రెడ్డి, బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

మాడ్గుల: జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ జగదీష్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేది వరకు ఆమనగల్లు కోర్టులో నిర్వహించే అదాలత్‌లో చిన్నచిన్న తగాదాలు, యాక్సిడెంట్లు, భూ కొట్లాట, చీటింగ్ తదితర కేసులను ఇరువర్గాలు మాట్లాడుకొని రాజీచేసుకోవాలని సూచించారు. దీని వలన కక్షిదారులకు డబ్బు ఆదాతో పాటు.. సమయం కలిసి వస్తుందని పేర్కొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ప్రణీత్‌యాదవ్



అబ్దుల్లాపూర్‌మెట్: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పిగ్లీపూర్ గ్రామానికి చెందిన తుమ్మల ప్రణీత్ యాదవ్ విజయం సాధించారు. ఇటీవల ఆన్‌లైన్ విధానంలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించి, అధ్యక్షుడిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ.. తన విజయానికి మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతు చేయండి

తుర్కయంజాల్: రోడ్డుకు మరమ్మతు చేయాలని బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయం నుంచి సెయింట్ ఫాల్స్ కళాశాల వరకు పైప్‌లైన్ నిర్మాణం కొరకు రోడ్డును తవ్వి వదిలేశారని పేర్కొన్నారు. 45 రోజులు గడిచినా మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే రోడ్డుకు మరమ్మతు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కాలుష్యాన్ని నివారిద్దాం..

'నేల తల్లిని కాపాడితనే భవిష్యత్ తరాలకు మనుగడ. ఇష్టానుసారంగా పురుగు మందులు, ఎరువులు వాడకుండా.. సాగు చేయడానికి ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలి. దానికి అనుగుణంగా ఎరువులు వినియోగించుకోవాలి. పంటలు సమృద్ధిగా పండాలంటే నేలలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి' అని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించి.. నేల తల్లిని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ శ్రీలత

నేల తల్లిని కాపాడుకుందాం

- పురుగు మందుల వాడకం తగ్గించాలి
- భూ సారం దెబ్బతినకుండా చూసుకోవాలి
- వ్యవసాయ మండల అధికారి శ్రీలత
- ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం

కడ్తాల్: పంట పొలాల్లో పురుగు మందులు ఎక్కువగా వాడటం వలన నేల విషతుల్యంగా మారుతుందని, నేల కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ శాఖ మండల అధికారి శ్రీలత అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు, ముద్విన్, మక్తమాదారం, రావిచేడ్ రైతు వేదికల్లో ఆ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నేల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పురుగు మందులు అధికంగా వాడటంతో భూసారం దెబ్బతింటుందని తెలిపారు. నీరు ఒకే చోట ఎక్కువ కాలం ఉండటం వలన ఉప్పారిగా నేల సారాన్ని పోగొడుతుందని పేర్కొన్నారు. రైతులు తమ నేలలను సారవంతంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార భద్రత, మానవ శ్రేయస్సు కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు అభినవ్, రమేశ్, వందన, అనూష, రైతులు పాల్గొన్నారు.

యాచారంలో..



యాదారం: గడ్డమల్లయ్యగూడ రైతులతో శాస్త్రవేత్తలు

యాచారం: ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని గడ్డమల్లయ్యగూడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్రీడా క్షేత్రం శాస్త్రవేత్తలు రవికుమార్, అర్పిదా, విద్యాధరి తదితరులు.. నేల సారాంశం, సాగు విధానం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష చేయడం, ఎరువులు, పురుగు మందుల వాడకం, నాణ్యమైన విత్తనాలు తయారు చేసే విధానం, తక్కువ నీటి వనరులతో అధిక పంటల సాగు, కాలానికి అనుకూలంగా పంటల సాగు, దిగుబడులు, యాంత్రీకరణ, పనిముట్ల వాడకంపై కర్షకులకు వివరించారు. సమావేశంలో యాచారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



యువజన నాయకులను సన్మానిస్తున్న పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కడ్తాల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికయిన క్యామ రాజేశ్, మండల అధ్యక్షుడు బోసు రవి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్‌బాబా, షాబుద్దీన్, మండల ఉపాధ్యక్షుడు రాజేందర్‌గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలను అధిష్టానం గుర్తిస్తుందని, భవిష్యత్తులో సముచిత పాధాన్యత కల్పిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ యాటగీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్‌అలీ, నాయకులు బీక్యానాయక్, లక్పతినాయక్, వెంకటేశ్, నరేశ్‌నాయక్, జహంగీర్‌అలీ, లక్ష్మయ్య, శ్రీకాంత్, శంకర్, యాదయ్య తదితరులు ఉన్నారు.

నేడు రుణాల పంపిణీ

తలకొండపల్లి: మండల పరిధి 70 మహిళా సంఘాల గ్రూపులకు రూ.9 కోట్ల 30 లక్షల 50 వేలను ఏపీజీవీ ఆమనగల్లు, తలకొండపల్లి, వెల్జాల్, ఊరుకొండ పేట, బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రుణాలు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సంఘాల సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ల నియామకం



కొర్ర పాండు, బోడకొండ



సాతిరి ఎల్లేష్, ఆరుట్ల

మంచాల: ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా మంచాల మండలం నుంచి ఇద్దరికి అవకాశం దక్కింది. బోడకొండ గ్రామానికి చెందిన కొర్ర పాండు, ఆరుట్ల గ్రామానికి చెందిన సాతిరి ఎల్లేష్‌ను నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు నూతన సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు రమాకాంత్ రెడ్డి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక



ఫెడరేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం నియమించారు. అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జహీర్ ఆజాద్, ఉపాధ్యక్షులుగా రవి, అరుణ, తెలంగాణ ఆఫ్ వాయిస్ టీచర్ పత్రిక సంపాదకుడిగా భాగ్యశ్రీ, జిల్లా మహాసభల ప్రతినిధులుగా రామకృష్ణ, వెంకటేశ్, నర్సింహ, విజయకాంత్, సీహెచ్ కృష్ణకుమారి, గౌరవ సలహాదారులుగా బాలాజీ, గోపాల్, బొందయ్య, లక్ష్మయ్య, ఆడిట్ కమిటీ మండల కన్వీనర్‌గా నర్సింహ, జగన్, సాంస్కృతిక శాఖ మండల కన్వీనర్‌గా లక్ష్మీనారాయణ, బాషయ్య, మండల కార్యదర్శిగా రవీందర్, శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జగన్నాథశర్మ, మంచాల మండల అధ్యక్షుడిగా అజ్మత్‌ఖాన్, పత్రిక సంపాదక కన్వీనర్‌గా వెంకటేశ్, అడిట్ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గరాములు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరే సురక్షితం

డీఈఈ రాజు, ఏఈఈ సుభాష్

యాచారం: ఆరోగ్యానికి మిషన్ భగీరథ నీరు సురక్షితమని, ఆ నీటినే ప్రతి ఒక్కరూ తాగాలని భగీరథ డీఈఈ రాజు, ఏఈఈలు సుభాష్, ప్రణయ్‌లు విద్యార్థులకు సూచించారు. ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆ శాఖ ఆధ్వర్యంలో యాచారం, గునుగల్, మాల్, నక్కర్తమేడిపల్లి తదితర గ్రామాల్లో భగీరథ నీటితో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఫిల్టర్, మినరల్ వాటర్ తాగడం వలన కలిగే నష్టాలను వెల్లడించారు. ఉచితంగా సరఫరా చేసే భగీరథ నీటినే తాగాలని చెప్పారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.



నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డీఈఈ రాజు తదితరులు

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



ఆమనగల్లు: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వస్పుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఆగస్టులో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఎన్నికల్లో ఆయన అధ్యక్ష పోటీల్లో పాల్గొన్నారు. ఈ మేరకు వెలువడిన ఫలితాల్లో విజయం సాధించాడు. శ్రీకాంత్ ఎన్నికపట్ల యూత్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. పలువురు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు.

మున్సిపాలిటీ అధ్యక్షుడిగా భిక్షపతి



ఇబ్రహీంపట్నం రూరల్: యువజన కాంగ్రెస్ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా కొంగరకలాన్‌కు చెందిన దండిగ భిక్షపతి యాదవ్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఓటు వేసి గెలిపించిన యువజనులకు కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా దళపతి గౌడ్



మాడ్గుల: యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా దళపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఎన్నికల్లో దళపతి పోటీల్లో పాల్గొన్నారు. ఈ మేరకు వెలువడిన ఫలితాల్లో నియోజవర్గ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనను ఆదరించి గెలిపించిన యువజన కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదు

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్

షాద్‌నగర్‌రూరల్: ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను విమర్శించే స్థాయి నీకు లేదని పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిపై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్‌అలీఖాన్‌బాబర్ తీవ్ర విమర్శలు చేశారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణం నుంచి బైపాస్ రోడ్డువైపు మరోమార్గం ఉండే విధంగా వైజంక్షన్ నిర్మించడానికి చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అదనంగా రూ.90కోట్లు మంజూరు చేయించామన్నారు. ఎమ్మెల్యేపై కాంగ్రెస్ పార్టీపై విష్ణువర్ధన్‌రెడ్డి నోటి కొచ్చినట్లు ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేదిలేదన్నారు. పదేళ్ల పాలనలో రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టడంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే రైతులకు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై విజయోత్సవాలు చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. నాయకులు కృష్ణారెడ్డి, రఘునాయక్, కొంకళ్ల చెన్నయ్య, ఎండీ.ఇబ్రహీం ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

బీజేపీ జిల్లా నాయకుడు బాషయ్య



సమావేశంలో బీజేపీ నాయకులు

మంచాల: ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా నాయకుడు దన్నె బాషయ్య ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ప్రతి పక్షాలపై విమర్శలు చేయడం తప్ప.. చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరఫున బీజేపీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులు రాజు, రాజేందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజు గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రమేష్, మండల నాయకులు రమేష్, కృష్ణ, వినోద్, పూర్ణ చందర్, అనిల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్ ఆరోపించారు. పార్టీ పిలుపు మేరకు విష్ణు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌గౌడ్, పాపయ్య, రమాదేవి, శ్రీలత, సత్యనారాయణ, అరుణ్‌చారి, బీజేవైం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

- దొంగల భయం ఎక్కువగా ఉంది
- సీసీ కెమెరాలు అమర్చండి
- చైర్ పర్సన్ జయశ్రీకి గణేశ్ నగర్ వాసుల వినతి



చైర్ పర్సన్ జయశ్రీ, కౌన్సిలర్ అనుపమకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధి కుంట్లూర్ గణేశ్ నగర్ ఫేస్ టు కాలనీలో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ, కౌన్సిలర్ అనుపమలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాలనీలో దొంగల భయం ఎక్కువగా ఉందని, ఇందుకోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దీనికి స్పందించిన చైర్ పర్సన్.. సమస్యలను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు.

మార్కెట్ యార్డులో వీధి దీపాలు..

పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధి తారామతిపేట గ్రామం మార్కెట్ యార్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మాజీ ఉపసర్పంచ్ గోశిక నర్సింహ కోరారు. దాంతో పాటే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గురువారం గ్రామస్తులతో కలిసి మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యార్డులో దీపాలు లేక క్రయవిక్రయదారులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దొంగతనాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. కృష్ణ, యాదయ్య తదితరులు ఉన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఈ నెల 10న నిర్వహించే ఏబీవీపీ భాగ్యనగర్ నగర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నేతలు కోరారు. ఈ మేరకు గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి శేరిగూడలో మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పృథ్వితేజ, శివకృష్ణ, జగదీశ్, మహేందర్, జశ్వంత్, వంశీలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

యాచారం: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని పీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు అంగోత్ వెంకటేశ్ నాయక్ అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందిన తక్కళ్లపల్లితండా వాసులు రమావత్ తిరుమలకు రూ.21 వేయి, అంగోత్ మన్నికి రూ.6వేలు సీఎంఆర్‌ఎఫ్ కింద చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు దేశ్యానాయక్, మాజీ సర్పంచ్ మోతీరాం నాయక్, మాజీ ఉప సర్పంచ్ అర్జున్‌నాయక్, నాయకులు రాజేందర్, నరేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

యువతను ప్రోత్సహించడమే లక్ష్యం

ఎంపీడీఓ లక్ష్మిఅనురాధ



కొందుర్గులో మాట్లాడుతున్న ఎంపీడీఓ లక్ష్మిఅనురాధ

కొందుర్గు: యువతను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం సీఎం కప్ పోటీలు ఏర్పాటు చేసిందని ఎంపీడీఓ లక్ష్మి అనురాధ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో క్రీడాకారులు ఉన్నారని, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డి, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు ఉంటాయన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7, 8 తేదిలో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయి, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయి, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు నెంబర్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్‌కుమార్, ఎంఈఓ గాయత్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ స్వాములు, బాలాజీ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రజా విజయోత్సవాలు



పారిశుద్ధ్య పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ హేమలత, కమిషనర్ వాణి

తుక్కుగూడ: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ప్రజా విజయోత్సవాలు మున్సిపాలిటీ వ్యాప్తంగా ఐదోరోజు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రావిర్యాల గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ప్రజలకు, విద్యార్థులకు సంపూర్ణ పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. చైర్‌పర్సన్ హేమలత, కమిషనర్ వాణి, మేనేజర్ పర్వతాలు, కౌన్సిలర్లు శివకుమార్, భావన ఉన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

ఆమనగల్లు: మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన కండే పాండురంగయ్యను ఆమనగల్లు కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు వీరబొమ్మ రామ్మోహన్, శ్రీను, శ్రీధర్, సురేష్, సతీష్, కష్టయ్య, రాముడు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



పాండురంగయ్యను సన్మానిస్తున్న సంఘం సభ్యులు